విషయము నెం. 581 :

విషయము :- మద్దిపాలెం లేఅవుటులోగల/స్థి ఎలక్ట్రికల్ సబ్‌స్టేషను కొరకు స్థలము కేటాయింపు గూర్చి.

---

మద్దిపాలెం, మాధవధార గ్రామమునందు రెండు లేఅవుట్లను ఎలక్ట్రిసిటీ సదుపాయము తప్ప మిగతా అన్ని సదుపాయములతో వేయుట జరిగినది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ సూపరింటెండింగు ఇంజనీరు వారు మాధవధార, మద్దిపాలెం లేఅవుట్లకు ఎలక్ట్రిసిటీ సప్లయి చేయుట కొరకు ఒక ఎలక్ట్రికల్ సబ్‌స్టేషను నిర్మించుట అవసరమని దీని నిర్మాణమునకు స్థలమును కేటాయించవలసినదిగా కోరుట జరిగినది.

పై రెండు లేఅవుట్లకు ఎలక్ట్రిసిటీ సప్లై అవసరము కనుక మద్దిపాలెం లేఅవుట్‌లో గల ఖాళీ స్థలము అనగా ఉత్తరమున గల 60 అడుగుల రోడ్డునకు దక్షిణమున ఎం.ఐ.జి. ప్లాటు నెం.43 నుండి 49నకును పశ్చిమమున 30 అడుగుల రోడ్డునకు మధ్యన గల ఎ.౦-13 సెంట్లను కేటాయింపుకు అనువుగా యున్నదని రాష్ట్ర విద్యుత్ సంస్థ, విశాఖపట్నం సూపరింటెండింగు ఇంజనీరు వారు మరియు నగరాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-1 వారును ఆ స్థలమును సందర్శించి కేటాయింపుకు సలహా నిచ్చుట జరిగినది.

కావున పై స్థలమును ఈ క్రింది షరతులకు లోబడి లీజు ప్రాతిపదికపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ, విశాఖపట్నం వారి పేరున కేటాయింపు కొరకు ప్రతిపాదించబడినది.

షరతులు :

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ వారు విశాఖ నగరాభివృద్ధి సంస్థ ఖాళీ స్థలములందుగాని, ప్లాటులందుగాని ఎలక్ట్రికల్ సప్లై లైనులను వేయరాదు. ఎటువంటైన తప్పని పరిస్థితులలో ఉపాధ్యక్షులు, నగరాభివృద్ధి సంస్థ వారికి లిఖితపూర్వకముగా తెలియచేసి వారి అనుమతిస్తే వేసుకొనవచ్చును.

2. ఈ కేటాయించబడే స్థలము ఖరీదును స్థలమును తీసుకొనే ముందుగానే నగరాభివృద్ధి సంస్థకు చెల్లించవలెను. సీతమ్మధారలో కేటాయించబడిన స్థలము ఖరీదు కూడా చెల్లించవలసియున్నను.

3. కేటాయింపు ఉత్తర్వు అందిన నెల రోజులలోగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ వారు 50 శాతం ఖరీదును చెల్లించవలెను.

4. లీజు రెంటుగానూ ప్రతి సంవత్సరము గజము ఒక్కింటికి రూ.1/- చొ.న చెల్లించవలసియుండును.

5. లీజు కాలము 30సంవత్సరములుండును.

పై షరతులకు లోబడి మద్దిపాలెం లేఅవుటులో ఎ.పి.యస్.ఇ.బి. వారికి పై స్థలమును కేటాయింపు కొరకు నగరాభివృద్ధి సంస్థ ఆమోదమునకై ఉంచబడినది.

581. ఆమెం విరాబడే వైనది.

పాణి
28/7